ప్రకటనలకే పరిమితమైన కుల గణన

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రంలో కులగణన చేపడుతున్నామని ప్రభుత్వం ప్రకటించినా అది నేటికీ అమలుకు నోచుకోలేదని బిసి సంఘం నాయకులు యాళ్ల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కులగణన తక్షణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే మూడుసార్లు కుల గణన చేపట్టినట్లు ప్రకటించినా అది పూర్తిగా అమలు కాలేదన్నారు. కుల గణన పూర్తయితే విద్య, ఉద్యోగం, రాజకీయ, సంక్షేమ రంగాల్లో ఏ కులానికి సంబంధించిన వాటా ఆ కులానికి దక్కుతుందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం మూడు పర్యాయాలు వాయిదా వేయడం సరైన పద్ధతి కాదన్నారు. భారత రాజ్యాంగంలో 246 ఆర్టికల్ ప్రకారం ప్రతి పదేళ్లకొకసారి కులగణన నిర్వహించాల్సి ఉందని, కులగణన బట్టే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకాలనైనా రూపొందించి అమలు చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణం కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.

వైసిపిలో అంతర్గత పోరు

- టిడిపిలోకి సుభాష్..
- మంత్రికి దూరంగా రమణారావు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం వైసిపిలో అంతర్గత పోరు ఎక్కడికి దారి తీస్తుందోనని ఆ పార్టీ నాయకులు ఆందోళన చెందుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి విజయం కోసం కృషి చేసిన కీలకమైన నాయకులు ఒక సామాజికవర్గంలో బలమైన పట్టు ఉన్న వాసంశెట్టి సుభాష్ తాజాగా పార్టీని వీడడం రాజకీయాల్లో కాక రేపింది. అమలాపురం నియోజకవర్గంలో ఇద్దరు బలమైన నాయకులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌తో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. వారితో తాజాగా సుభాష్ పార్టీని వీడుతున్నట్లు బుధవారం ప్రకటించారు. నియోజకవర్గంలో తమ సామాజిక వర్గంలో అధిక సంఖ్యలో ప్రభావితం చేసే ఓటు బ్యాంకు కలిగి ఉన్న సుభాష్‌కు వచ్చిన ఎంఎల్‌సి పదవి అవకాశాన్ని మంత్రి విశ్వరూప్ అడ్డుకున్నారని ఊహాగానాలు రేగాయి. దీంతో మంత్రి విశ్వరూప్‌తో విభేదాల కారణంగా సుభాష్ పార్టీలో ఉన్నా మంత్రి కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. మరో బలమైన నాయకుడు కుంచె రమణారావు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలందరికీ సుపరిచితులయ్యారు. నియోజకవర్గ ప్రజల్లోనూ క్రైస్తవ సమాజంలో, దళిత సామాజిక వర్గంలోనూ బలమైన పట్టు కలిగి ఆర్థికంగా కూడా బలమైన స్థితిలో ఉన్నారు. ఆయన కూడా మంత్రి విశ్వరూప్‌తో విభేదాలు ఉన్నప్పటికీ పార్టీలో కొనసాగుతూనే ఉన్నారు. అమలాపురం అల్లర్ల తర్వాత పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న సుభాష్ ఒక్కసారిగా టిడిపి వైపు అడుగులు వేయడం సంచలనం రేపింది. బలమైన పట్టు ఉన్న నాయకుడు సుభాష్‌ను పార్టీ వదులుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని వైసిపి నాయకులు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. మంత్రి విశ్వరూప్‌తో కలిసి పార్టీ కోసం పని చేయలేకనే సుభాష్ ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని నియోజకవర్గంలోని ప్రజలు భావిస్తున్నారు. రమణారావు రాజకీయ భవిష్యత్తుపై కూడా జోరుగా చర్చలు సాగుతున్నాయి. పార్టీ ఆవిర్భావం నుంచి చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అధికారం వచ్చిన తర్వాత మంత్రి విశ్వరూప్‌తో విభేదాల కారణంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూనే పార్టీలోనే కొనసాగుతున్నారు. రమణారావు గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు ఎవరికి సాయం కావాల్సి వచ్చినా ముందు వరసలో ఉండి వ్యక్తిగతంగా సాయం అందిస్తూ అందరికీ సుపరిచితులయ్యారు. ఏ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినా సిఎం వైఎస్.జగన్ రాష్ట్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని చెప్పుకొస్తున్నారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎ అభ్యర్థిగా తాను పోటీలో ఉన్నానని చెబుతున్నారు. మారుతున్న తాజా రాజకీయ పరిణామాలతో రమణారావు ఏ నిర్ణయం తీసుకుంటారో అని ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. సుభాష్ టిడిపి వైపు వెళితే రమణారావు కూడా టిడిపి, జనసేన పార్టీలవైపు మొగ్గు చూపుతారా లేక షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీలో చేరతారా లేకుంటే వైసిపిపై ఉన్న మక్కువతో ఆ పార్టీలోనే కొనసాగుతారా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఈ పరిణామాలు మంత్రి విశ్వరూప్‌నకు ఇబ్బందికరంగానే ఉన్నాయి.

తల్లిదండ్రులతో కలిసి రాజీనామా పత్రాన్ని చూపుతున్న సుభాష్

వైసిపికి వాసంశెట్టి సుభాష్ రాజీనామా

అమలాపురం : వైసిపి యువ నాయకుడు వాసంశెట్టి సుభాష్ ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం శ్రీరాంపురంలోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్టీ నాయకత్వం తమ కుటుంబాన్ని ఇబ్బంది పాలు చేసిందని ఆయన చెప్పారు. తన తల్లిని మున్సిపల్ ఛైర్మన్ చేస్తామని ఆర్థికంగా ఖర్చు చేయించి చివరి నిముషంలో అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు అధిష్టానం మంచి పదవి ఇస్తానని చెప్పి ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌తో పాటు మంత్రి విశ్వరూప్ అడ్డుకున్నారని చెప్పారు. కేసులు ఎత్తివేయడంలో పూర్తిగా సహకరించిన మిథున్ రెడ్డి అన్నకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. స్థానికేతరులకు టిక్కెట్ ఇవ్వవద్దని చెప్పినా అధిష్టానం వినలేదన్నారు. ఇక తప్పనిసరి పరిస్థితిలో పార్టీ నుంచి బయటకు వచ్చానని చెప్పారు. తనతోపాటు కామన గరువు ఎంపిటిసి గుత్తుల ప్రసాద్, మొగళ్లమూరు సర్పంచ్ రాయుడు విష్ణు రాజీనామా చేశారని, తన అనుయాయులతో ఆలోచించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని సుభాష్ తెలిపారు.

ఘనంగా సామాజిక సమతా సంకల్పం

ప్రజాశక్తి-అమలాపురం

విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్‌లో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా స్థాయి అధికారులు, పలు ప్రజా సంఘాల నాయకులు తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫ్లెక్సీ బ్యానర్‌పై సంతకాలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర ఒక మహా కావ్యమని, నేడు 140 కోట్ల మంది భారతీయులు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే అందుకు మూల కారణం అంబేద్కర్ చలవేనన్నారు. సమాజంలోని అసమానతలు, రుగ్మతలను రూపుమాపేందుకు అంబేద్కర్ ఎంతగానో పాటు పడ్డారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు, మహిళలు రిజర్వేషన్లు పొందుతూ రాజ్యాంగబద్ధంగా వివిధ పదవుల్లో కొనసాగుతున్నారంటే దానికి కారణం అంబేద్కర్ చలవే అన్నారు. భారత రాజ్యాంగం 21 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేనన్నారు. సమాజంలో అందరికీ సమానమైన స్వేచ్ఛ ఉండాలన్నారు. మన రాజ్యాంగం ఎంతో గొప్పదని మన దేశ ఏకత్వానికి ప్రతీకగా ఉందన్నారు. అటువంటి మహనీయుని 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున 20 ఎకరాల్లో రూ.400 కోట్లతో ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఆయన జయంతిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించిందని, అదే మన దేశానికి గర్వకారణం అన్నారు. ఈ నెల 19న విగ్రహావిష్కరణకు ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 15 బస్సులు చొప్పున ఆర్‌టిసి ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పి.విట్టిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి పి.జ్యోతిలక్ష్మీదేవి, హితకారిణి సమాజం ఛైర్‌పర్సన్ కాశీ బాల మునికుమారి, అబ్దుల్ ఖాదర్, జెడ్‌పిటిసి పందిరి శ్రీహరి, గెడ్డం సంపతరావు, మట్టా శైలజ, ప్రముఖులు జంగా బాబూరావు, డిబి.లోక్ వివిధ శాఖల చెందిన జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఉన్నతాధికారులు

వార్షిక అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మండలాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు పంచాయతీ స్థాయి వార్షిక ప్రణాళికలు ఎంతో దోహదం చేస్తాయని ఎంపిడిఒ జె.రాంబాబు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాల్లో బుధవారం 2024 2025 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి), బ్లాక్ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక (బిపిడిపి)ల ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో బుధవారం ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే అభివృద్ధికి సంబంధించి రూపొందించే ప్రణాళికలకు పంచాయతీ కార్యదర్శి ఫెసిలిటేటర్‌గా, ఫ్రంట్ లైన్ వర్కర్లుగా గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంతో రూపొందిస్తారన్నారు. బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఫ్రంట్ లైన్ వర్కర్లుగా వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తారన్నారు. వీరు 15వ ఆర్థిక సంఘం నిధులతో ఏ విధమైన పనులు చేపట్టాలి, ఈ విధంగా ఆమోదించాలి అనే ముందస్తు ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మట్టపర్తి సత్యనారాయణ (అన్నంపల్లి) మిమ్మితి చిరంజీవి సుబ్రమణ్య శాస్త్రి (అనాతవరం) కొప్పిశెట్టి కృష్ణమూర్తి (లంక ఆఫ్ ఠానేలంక) ఎంఇఒ బి.రమణశ్రీ, విద్యుత్ శాఖ ఎఇ శివాజీ, హౌసింగ్ ఎఇ డి.వేణు, వ్యవసాయ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్, స్త్రీ నిధి ఎపిఎం కెవి.ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

కాట్రేనికోన : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఖేల్ భారత్ క్రీడా పోటీలను నవ భారత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ట్రస్టు చైర్మన్ అంగాడి రేవతి తెలిపారు. సంక్రాతి పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. విన్నర్ అయినాపురం జట్టుకు ప్రథమ బహుమతి రూ.30 వేలు, రన్నర్ పల్లం జట్టుకు ద్వితీయ బహుమతి రూ.15 వేల నగదు, ట్రోఫీలను ట్రస్టు ఫౌండర్ అండ్ చైర్మన్ అంగాడి రేవతి అందజేశారు. ట్రస్టు ప్రెసిడెంట్ రామకృష్ణ మాట్లాడారు.

22న ఓటర్ల జాబితా తుది ప్రచురణ

మండపేట : ఈ నెల 22న ఫోటో ఓటర్ల జాబితా తుది ప్రచురిస్తామని ఓటరు నమోదు అధికారి వి.మదన్ మోహన్ రావు తెలిపారు. బుధవారం తహశీల్దారు కార్యాలయంలో గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ఆయన మాట్లాడారు. గత వారం, ఈ వారంలో వచ్చిన ఎన్నికల దరఖాస్తులు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ద్వారా ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

అధిక దిగుబడుల పంటలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రైతులు ప్రస్తుత రబీ సీజన్లో తక్కువ కాలంలో అధిక దిగుబడులను ఇచ్చే పంటలను ప్రోత్సహించే విధంగా సన్నద్ధం అవ్వాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. మండలంలోని అనాతవరంలో రైతు భరోసా కేంద్రాన్ని కలెక్టర్ శుక్లా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది, స్థానిక రైతులతో రబీ సీజన్‌లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యిందా లేదా అని ఆరా తీశారు. ఆ ప్రక్రియ పూర్తయ్యిందని ఆర్‌బికె సిబ్బంది తెలిపారు. రబీ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాలు ఈ క్రాప్ నమోదు ద్వారా త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో గొడౌన్లకు చేరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రైతుల నుద్దేశించి మాట్లాడుతూ మండలంలో ప్రధాన పంట కాలువలైన మాగాం- అయినాపురం, మగాం- సిహెచ్.గున్నేపల్లి కాలువలకు మరమ్మతులు చేపట్టనున్న దష్ట్యా క్లోజర్ పనులు ఎక్కువ కాలం సాగే విధంగా సహకరించేందుకు, రైతులు తక్కువ కాలంలో పంట దిగుబడినిచ్చే పంటలను ప్రోత్సహించాలని సూచించారు. దీనిపై రైతులు స్పందిస్తూ తుపాను వల్ల వరద నీరు అధికంగా చేరడంతో రబీ పంట కాలం రెండు వారాలు పెరిగిందని దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తక్కువ కాలవ్యవధి గల వంగడాలను వేయడం ద్వారా సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా క్లోజర్ పనుల్లో పెద్ద ఎత్తున పూడికతీత, మరమ్మతు పనులు చేపట్టవచ్చని చెప్పారు. ఈ సీజన్‌లో ఒక్కో పంట కాలువకు సుమారు రూ.40 నుంచి రూ.50 లక్షలు వెచ్చించి సాగు నీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు, సహాయ సంచాలకులు ఎం.వెంకట రామారావు, మండల వ్యవసాయ అధికారి ఎస్.ప్రశాంత్ కుమార్, తహశీల్దారు సిహెచ్.విజయశ్రీ, డిటి వై.రాంబాబు, రైతులు సాయి సూర్య కుమార్, పెదసత్యానారాయణ, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బందాను సత్కరిస్తున్న పాపారావు, విశ్వనాథం

బందా సేవలు ప్రశంసనీయం

ఆలమూరు : మండల కేంద్రంలోని గ్రామ దేవత శ్రీరావులమ్మ జాతర నిర్వహణలో ఎన్నో ఏళ్లుగా అందరి మన్ననలను పొందుతున్న బందా వీర వెంకట సత్యనారాయణమూర్తి సేవలు ప్రశంసనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్తలు వంటిపల్లి పాపారావు, వంటిపల్లి విశ్వనాథం అన్నారు. కాకతీయ యూత్ ఆధ్వర్యంలో సత్యనారాయణ మూర్తిని బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వంటిపల్లి సతీష్, నాతి కుమార్ రాజా, తమ్మిరెడ్డి సాయి పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలపై అవగాహన

మామిడికుదురు : గ్రామాల్లో ప్రధాన సమస్యలపై ప్రణాళికలు తయారు చేయాలని ఎంపిఒడిఒ కె.వెంకటేశ్వరరావు ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కె.వనజ కుమారి అధ్యక్షతన సదస్సు ఏర్పాటు చేశారు. సర్పంచులు సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు, పట్టిలింగం పాల్గొన్నారు.

డిజిటల్ విద్యకు ప్రాధాన్యం

మండపేట : డిజిటల్ విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు అన్నారు. గత విద్యా సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయులకు ట్యాబ్ ఇచ్చామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 8వ తరగతి విద్యార్థులకు మొదటి విడతగా 6,380 ట్యాబ్స్ పంపిణీ చేశామని చెప్పారు.

నోటీసులకు అంగన్‌వాడీల రిప్లై

అంగన్‌వాడీల నిరవధిక సమ్మె బుధవారం 37వ రోజుకు చేరుకుంది. వారి సమ్మెకు పలువురు సంఘీభావం తెలిపారు. కోటి సంతకా సేకరణలో భాగంగా పలువురు మద్దతుగా సంతకాలు చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్షా శిబిరాన్ని పలువురు నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సమ్మె శిబిరంలో విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకృప, బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌డీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

అమలాపురంలో..

మామిడికుదురులో..

రామచంద్రపురంలో నోటీసులకు సమాధానం ఇస్తున్న అంగన్‌వాడీలు

మండపేట స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు సందర్శించిన మద్దతు తెలిపారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా ఆయన సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో మండపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడిలు పాల్గొన్నారు.

మామిడికుదురు తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగింది. తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు బెలూన్లతో నిరసన తెలిపారు.

రామచంద్రపురం 3వ రోజు సంతకాల సేకరణ చేపట్టారు. అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణవేణి, సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరామ్ మాట్లాడుతూ ఎటువంటి నోటీసులకైనా, ఎస్మాలకైనా భయపడేది లేదని, న్యాయమైన డిమాండ్స్ కోసం ఎన్ని రోజులైనా సమ్మెలో కొనసాగుతామని స్పష్టం చేశారు. అనంతరం ర్యాలీగా ఐసిడిఎస్ కార్యాలయానికి వెళ్లి షోకాజ్ నోటీసులకు సమాధానాలు రాసి సిడిపిఒ వరహాలక్ష్మికి అంద చేశారు. ఈ సమ్మెలో ఎం.దుర్గమ్మ, వాసంశెట్టి సూర్యకుమారి, విజయలక్ష్మి, శ్రీదేవి, జహరాదుర్గ, వెంకటరత్నం, గొంతిదేవి, వీరవేణి పాల్గొన్నారు.

ముమ్మిడివరం ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సమాధానం ఇచ్చి నిరసన కొనసాగించారు. జయలక్ష్మి, దుర్గా మల్లేశ్వరి ఆధ్వర్యాన సమ్మె శిబిరం నుంచి ప్రాజెక్ట్ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి ఐసిడిఎస్ అధికారులకు షోకాజ్ నోటీస్‌లకు సమాధానం ఇచ్చారు. అనంతరం జగనన్నకు చెబుదాం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి సంతకల సేకరణ చేపట్టారు. దీనికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ధనలక్ష్మి, జి.శ్రీదేవి, జి.మంగాయమ్మ, వి.తలుపులమ్మ, ఎన్.విజయ కుమారి, కె.సత్యవతి, సుబ్బలక్ష్మి, హైమావతి, విజయ రత్న కుమారి, అంజనీదేవి, కనక దుర్గ పాల్గొన్నారు.

టిడిపిలోకి పలువురి వైసిపి నేతలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మండలంలోని ర్యాలి గ్రామంలో బుధవారం 70 మంది వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మెర్ల నాగేశ్వరరావు, ముదునూరి వెంకట్రాజు, కాయల జగన్నాథం, కరుటూరి నరసింహారావు, చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభిరామారావు, కంఠంశెట్టి శ్రీనివాసరావు, యల్లమిల్లి జగన్మోహన్, పాలంగి రవిచంద్ర, కోనాల అంబేద్కర్, పెండెం వెంకన్న, గూడపాటి శ్రీను, పల్లికొండ వజ్రకుమార్, మెర్ల లక్ష్మీపతి, తోట రజని, బండెలా ప్రసాద్, షేక్ గౌస్, మెర్ల సూరిబాబు, మెరిపే నాగేశ్వరరావు, బండారు వెంకట్రావు, పల్లేటి నరసింహమూర్తి, కందుల రాంబాబు, చెవ్వూరి సుబ్బారావు, శ్రీనురాజు, గూడేలా నాగేంద్ర, అత్తిలి వెంకట్, చినబాబు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

చేద్దామంటే ముహూర్తం కుదరడం లేదయ్యా..!!

టిడిపి సమావేశం జయప్రదానికి పిలుపు

ఈ నెల 20న మండపేటలో జరగనున్న టిడిపి సమావేశాన్ని విజయవంతం చేయాలని పలువురు పిలుపు ఇచ్చారు. బుధవారం పలుచోట్ల సమావేశాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

ముమ్మిడివరం టిడిపి ఇన్‌ఛార్జ్ సుబ్బరాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాలకృష్ణ సమావేశంలో మాట్లాడారు. గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, జనసేన నాయకుడు గుద్దటి బాలకృష్ణ, దొమ్మేటి రమణ కుమార్, చిక్కాల అంజిబాబు, మిమ్మితి చిరంజీవి, దంగేటి శ్రీనివాసరావు, వీపూరి సత్యనారాయణ రాజు, బొంతు నాగరాజు, పిల్లి నాగరాజు, చింతకింద రామకృష్ణ, కాశి రామచంద్రరావు, మట్టపర్తి సత్యనారాయణ, రెడ్డి శ్రీను, తొత్తరముడి జ్యోతి బాబు, రాయుడు సుందరం, గోదాసి గణేష్, సరిపెల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం గొల్లవిల్లిలో అరిగెల నానాజీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచ్ నల్లా బాబండి, మాజీ సర్పంచ్ మల్లాడి వెంకటరమణ, కాగిత సత్యనారాయణ, పెయ్యల తిరుమలరావు, గొలకోటి చిన్న, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, చీకట్ల ఏసుబాబు, లంకే భీమరాజు, అడబాల సత్యనారాయణ, ఆకుల వెంకటరమణ, చప్పిడి నాగేశ్వరరావు, నాగారపు అర్జునరావు, చిక్కం కాసు, గాలిదేవర రాంబాబు, కడలి శ్రీను పాల్గొన్నారు.

ఉప్పలగుప్తంలో మాట్లాడుతున్న ఆనందరావు

కాట్రేనికోన టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగీడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జనసేన అబ్జర్వర్ తుమ్మల రమేష్, మోకా బాల ప్రసాద్, రేవు రమేష్, జొన్నాడ రాజారావు, బాలాజీ, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, సర్పంచులురంబాల రమేష్, చెల్లి సురేష్, జనుపల్లి సోమన్న, భీమాల సూర్య నాయుడు, మాదే యోగేశ్వరి, విత్తనాల బుజ్జి, వాసంశెట్టి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

పలుచోట్ల పూర్వ విద్యార్థుల సందడి

పలు పాఠశాలల్లో పూర్వ విద్యార్థులు కలుసుకుని బుధవారం సందడి చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉప్పలగుప్తం గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో 1995- 96 పదో తరగతి విద్యార్థులు ఆ పాఠశాలలో కలుసుకున్నారు. 27 ఏళ్ల తరువాత పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా ఉల్లాసంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు మోటూరి సుబ్రహ్మణ్యం, అంబటి సత్యనారాయణ, రంకిరెడ్డి కాశీవిశ్వనాథ్, ఆకుల నాగేశ్వరరావు, యాగ ఏడుకొండలు, సలాది వెంకటేశ్వరరావు, కొమ్ముల సూర్యనారాయణ, రంకిరెడ్డి రంగమణి, మెండి సత్తిరాజు, ఎం.మల్లయ్య శర్మ, మేడిద వేణుగోపాలరావు, నిమ్మకాయల నాయుడును ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు చీకట్ల వెంకన్న నాయుడు, గనిశెట్టి సీతామహాలక్ష్మి, చిక్కం భీముడు, నిమ్మకాయల కన్నా, మద్దింశెట్టి సురేష్, ఆకుల సూర్యనారాయణ మూర్తి, కాట్రు రాజన్ నాగేంద్ర, చిక్కం భీమేష్, మోటూరి మాధురి, మన్నె సూర్యచంద్రరావు పాల్గొన్నారు. **కొత్తపేట** జిల్లా పరిషత్ హస్కూల్లో 2002 నుంచి 2007 వరకూ చదువుకున్న పూర్వ విద్యార్థినులు హైస్కూల్‌లో కలుసుకున్నారు. **కాట్రేనికోన** కుప్ప కళా వెంకటరావు జెడ్‌పి హైస్కూల్లో 1986-87 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. హెచ్ఎం కె.భారతి, గుదే వెంకటేశ్వరరావు, పూర్వ ఉపాధ్యాయులు తాడి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వడ్డి శ్రీనివాసరావు, కెవివి.సత్యనారాయణ, కె.శంకర్రావు, పరం కంప్యూటర్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వై సురేష్ కుమార్, జి.వెంకటేశ్వరరావు, విఆర్ఒ ఎస్‌వి.రమణ, కెఎస్.రావు, కెవి.రమణ, జి.శ్రీను, గంపల సూర్యప్రకాశరావు, గుదే వెంకటేశ్వరరావు, కందికట్ల శంకరరావు, యడ్ల సురేష్ కుమార్ పాల్గొన్నారు.

కొత్తపేటలో పూర్వ విద్యార్థినుల సందడి

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో పారిశుధ్య కార్మికుడు మృతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

స్థానిక మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న మిరియాల రాజు(45) రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతి చెందాడు. పోలీసులు, మున్సిపల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం...బుధవారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో పారిశుధ్య విధులకు వెళ్తూ మరం సెంటర్లో మస్టర్ వేయించుకుని, 27వ వార్డులోని అమ్మవారమ్మ కాలనీలో పారిశుధ్య విధులు నిర్వర్తించేందుకు ద్విచక్రవాహనంపై బయలుదేరి వెళ్లాడు. మెహర్ కాంప్లెక్స్ సమీపంలో తను వెళ్తున్న వాహనం అదుపు తప్పి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో రాజు తలకు బలమైన గాయం అయ్యింది. స్థానికులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రాజు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు గత 15 సంవత్సరాలుగా సామర్లకోట మున్సిపాలిటీలో అవుట్ సోర్సింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతనికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రాజు మృత దేహాన్ని మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, వైసిపి నాయకులు గంగిరెడ్డి కృష్ణమూర్తి, అబ్బు, రేడ్నం దొరబాబు, కౌన్సిలర్ పాగా సురేష్ కుమార్, తెదేపా నాయకులు బడుగు శ్రీకాంత్, బలుసు వాసు తదితరులు సందర్శించి మతుని కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సురేష్ తెలిపారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కరప

మండలంలోని వేములవాడ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పాముకాటుకు గురై మృతి చెందిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బుధవారం తెల్లవారుజామున ఇంటి సమీపంలో ఉన్న పశువుల మకాం వద్దకు వాసంశెట్టి సూరిబాబు(35)వెళ్లగా ఎడమ కాలుపై పాము కాటు వేసింది. దీంతో సూరిబాబు అపస్మారక స్థితికి చేరు కున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించే క్రమంలోనే పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వేధింపుల కేసులో భర్తకు జైలు శిక్ష

ప్రజాశక్తి - కాకినాడ

భార్యను వేధించిన కేసులో భర్తకు కాకినాడ 2వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం.ప్రసన్నలక్ష్మి బుధవారం ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించారు. ఈ కేసుకు సంబంధించి వివరాలు ఇలావున్నాయి. 2011లో కాకినాడకు చెందిన సురభి విజయలక్ష్మి అనే పోతుకుచ్చి విజయలక్ష్మితో హైదరాబాద్కు చెందిన పోతుకుచ్చి హనుమ శ్రీనివాస్కు కాకినాడలో వివాహం జరిగింది. హైదరాబాద్లో భర్తతో కాపురం చేస్తున్న సమయంలో తన భర్త అదనపు కట్నం కోసం భార్యను మానసికంగా, శారీరకంగా వేధించాడు. ఈ మేరకు బాధితురాలు 2012లో కాకినాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్ఐ దుర్గారావు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై వాదప్రతివాదనలు విన్న న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు ఇచ్చారు.

పోలీసుల అదుపులో బంగారు నగల దొంగ

ప్రజాశక్తి-మండపేట

ఈ నెల 6న ద్వారపూడి శ్రీవెంకట రమణ జ్యుయలర్స్ షాప్లో చోరీ కేసులో నిందితుని అదుపులో తీసుకుని అతని వద్దనుంచి రూ. 7,20,000 లక్షల విలువైన బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి టిఎస్ఆర్కె ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని ఇప్పనపాడులోనిరూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన గొట్టపు లోకేష్ రాత్రి సమయంలో షాప్ గోడకు కన్నం పెట్టి సుమారు 304 గ్రాముల బంగారు వస్తువులు దొంగిలించాడు. ఉదయం షాపుకు వచ్చి చూసుకున్న యాజమని గాదంశెట్టి రామచంద్ర మూర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సిఐ కొమ్ముల శ్రీధర్ కుమార్ పర్యవేక్షణలో విచారణ చేపట్టారు. దొంగతనం ప్రాంతంలో టెక్నికల్ ఆధారాలతో నిందితుని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

వాహనం ఢీకొని ఎస్ఐకు గాయాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎస్ఐ తలకు గాయాలయ్యాయి. ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ ఎస్క్మిగా పనిచేస్తూ అమలాపురం బదిలీపై వెళ్లిన సిహెచ్.సుధాకర్ ఈ నెల 16న విధులు ముగించుకొని ఆత్రేయపురం వస్తున్నారు లొల్లలాకుల సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయం అయ్యింది. చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం బొల్లినేని హాస్పిటల్కు ఆయనను తరలించారు. ఆయన కుమారుడు ప్రనూత్ ఇచ్చిన ఫిర్యాది మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్క్మి బివి.కిరణ్కుమార్ తెలిపారు.

పేదలకు సేవలందించడమే ట్రస్ట్ లక్ష్యం

పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఆపదలో ఉన్న పేదలకు తగిన సేవలు అందించడమే లక్ష్యంగా తమ ఉప్పు సీతారామయ్య ట్రస్ట్ పనిచేస్తుందని పలువురు వక్తలు అన్నారు. బుధవారం ట్రస్ట్ కార్యాలయంలో 300 మందికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్త ఉప్పు సత్యనారాయణ, ఉప్పు కోదండమ్, కుటుంబీకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి -యంత్రాంగం

పెద్దాపురం స్థానిక లూథరన్ హైస్కూల్లో 1995-96 విద్యా సంవత్సరంలో 10వతరగతి చదివిన విద్యార్థులు సంక్రాంతి పర్వదినాలలో తమ ఇళ్లకు వచ్చిన సందర్భంలో బుధవారం తాము చదువుకున్న హైస్కూల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 28 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వీరందరూ ఆనాటి మధురస్మృతులను మననం చేసుకున్నారు. అనంతరం ఆనాడు తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చి వీరవెంకట సత్య కుమార్, శివకోటి లోవరాజు, బద్ది శ్రీదేవి, ఆకుల దశరథ రామయ్య, పిట్ట ఆనంద్, మాడెం నాగేశ్వరరావు, కోన వెంకట్రావు, కోలం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని మల్లేపల్లి హైస్కూల్లో 1998-2003 సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు స్థానిక శుభప్రద ఫంక్షన్ హాలులో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులతోపాటు, నాటి ఉపాధ్యాయులు రాజశేఖర్రెడ్డి, వెంకటరెడ్డి, నాగరాజు, గిరిధర్, రాంబాబు, అప్పన్న, మోహినీ, సాయి లక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత ఆత్మీయ కలయిక అపూర్వంగా ఉందని అన్నారు. అప్పటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. విద్యార్థులతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దార్లంక భద్రం, వంగలపూడి నాగేంద్ర, కోమలి ప్రసాద్, గొర్లెల హేమంత్, కమటం శ్రీను, గొల్లపల్లి అర్జున్, వెలుచూరి నాగు, పూర్వపు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. **కాజులూరు** మానవత్వమే సమాజ సంపద అని ఎస్డిఐదేవర్ ఉన్నత పాఠశాల విశ్రాంత హెచ్ఎం వీరభద్రరావు అన్నారు. బుధవారం మండలంలోని కోలంక ఎస్డిఏ ఆర్జర్ ఉన్నత పాఠశాలలో 1986 - 87 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఉదయం నుంచే పూర్వ విద్యార్థులు రాకతో పాఠశాలలో సందడి నెలకొంది. నాడు మాట్లాడు కున్న మాటలతో ఒకరినొకరు పిలుచుకుంటూ ఆనందాన్ని పొందారు. పలువురు ఉన్నత స్థానంలో ఉండడంతోపాటు పలువురు సాధారణ జీవితం గడుపుతున్నారు. ఒకరినొకరు పలకరించు కోవడంతో తెలియకుండా ఆనంద భాష్పాలు రాల్చారు. నాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత హెచ్ఎం వీరభద్ర రాజు మాట్లాడుతూ నాడు ఎందరో విద్యార్థులు పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థానానికి చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయికతో వారి కుటుంబాలు అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. లక్షల ఆస్తి ఉన్నప్పటికీ విద్య లేక పోతే సమాజంలో ముందుకు సాగలే రన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం. ప్రసాద్, జె.వీరరాజు, ఎస్.వేణుగోపాల్, పి. శ్రీనివాస్, టి.వై సూర్రాజు, కె.దుర్గారావు, సిహెచ్.సుబ్రహ్మణ్యేశ్వ రి, డి.అఖిల, డి.లలిత, రమణి పాల్గొన్నారు.

పెద్దాపురంలో గురువులతో పూర్వ విద్యార్థులు

గండేపల్లిలో పూర్వ విద్యార్థులు

కుల వివక్షకు బలైన రోహిత్ వేముల

ప్రజాశక్తి - కాకినాడ

రోహిత్ వేముల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయినా నేటికి దేశంలో కులవివక్ష ఉందని, ఆ కుల వివక్షకే రోహిత్ వేముల బలైపోయాడని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య భవనంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుల వివక్షకు బలైపోయిన వేముల రోహిత్ 8వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ వేముల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘం సీనియర్ నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెఎస్.శ్రీనివాస్, కెవిపిఎస్ సీనియర్ నాయకులు కె.కృష్ణమూర్తి, పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ ఫాసిస్ట్ శక్తుల దుర్మార్గానికి రోహిత్ వేముల మృతి చెందాడని, మరణాంతరం వీరి దుశ్చర్యలను ఖండిస్తూ దేశమంతటా పోరాట జ్వాలలు సంతరించుకుని వేముల రోహిత్ మృతి చట్ట రూపకల్పనకు దారి తీసిందన్నారు. దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థపై దాడి జరుగుతుందని ఈ విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.సురేష్కుమార్, కె.సింహాచలం, ప్రజా సంఘాల నాయకులు పలివెల వీరబాబు, ప్రభాకర్ వర్మ, జ్యోతి, మలక వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి 22 వరకు గంధోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

గంధోత్సవం జరిగే దర్గా

భిన్నత్వంలో ఏకత్వానికి పేరుపొందిన పాత పెద్దాపురంలోని హజరత్ షేక్ మదీనా పాచ్ఛా, షార హమత్ తుల్లా ఔలియా వార్ల గంధోత్సవం ఈనెల 20 నుంచి 22 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ లాయక్ ఆలీ తెలిపారు. 9 మూరల సాహెబ్గా హిందువులు, నాగస్ వలీ బాబాగా ముస్లింలు పిలుచుకునే ఈ గంధోత్సవానికి జిల్లా నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి వస్తారని చెప్పారు. 20వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు అంజుమన్ వ్యవస్థాపకుడు ఎంఎ సత్తార్ ఇంటి వద్ద నుంచి ఈ గంధం ఊరేగింపు ప్రారంభమై మేళ తాళాలతో పురవీధుల మీదుగా దర్గాకు చేరుకుంటుందన్నారు. ఈ ఉత్సవంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, వైసిపి నియోజకవర్గ ఇన్ఛార్జ్ దవులూరి దొరబాబు, జనసేన ఇన్ఛార్జ్ తుమ్మల బాబు, గోలి రామారావు, మున్సిపల్ చైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, లలితా ఇండస్ట్రీస్ అధినేత మట్టే శ్రీనివాస్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జనాబ్ బషీరుద్దీన్, అగ్రో డైరెక్టర్ సయ్యద్ కరీం జానీ, ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు పాల్గొంటారన్నారు.

ఆరోగ్యంతోపాటు ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

క్రీడాకారులతో దవులూరి సుబ్బారావు

క్రీడా పోటీల్లో పాల్గొనడంతో విద్యార్థులకు, యువతకు ఆరోగ్యంతోపాటు క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని వైసిపి రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు దవులూరి సుబ్బారావు అన్నారు. ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకూ కర్నూలు జిల్లా నంద్యాలలో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాలురు, బాలికల జట్లు ఎంపిక కార్యక్రమం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్లో బుధ వారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యంతోపాటు ఉద్యోగాలు పొందుటకు అవకాశం ఉందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజెస్, కమిటీ జిల్లా నాయకుడు వూబా జాన్ కెనడి, పాలిక చంటిబాబు, సల్లూరి కళ్యాణ్, రిటైర్ పిఇటి టిఎండివి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మండపేట సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

సమావేశంలో మాట్లాడుతున్న చిక్కాల రామచంద్రరావు

మండపేటలో ఈ నెల 20న జరిగే రా.. కదలిరా సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం మండల టిడిపి అధ్యక్షుడు టేకుమూడి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిడిపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న రా కదిలిరా సభకు పెద్దఎత్తున టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జ్ దాట్ల సుబ్బరాజు, జనసేన పార్టీ ఇన్ఛార్జ్ పితాని బాలకష్ణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధూళిపూడి వెంకటరమణబాబి, పెసింగి ఈశ్వరరావు, ముత్యాల జయశ్రీ, కట్టా త్రిమూర్తులు, అత్తిలి బాబూరావు, కొమ్మోజు సుబ్రహ్మణ్యం, మోపూరి వెంకటేశ్వర, తదితరులు పాల్గొన్నారు.

ఐదు తరాల కుటుంబ సభ్యుల కలయిక

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని వడ్లమూరు గ్రామంలోని వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కంటే వీరరాఘవరావు కుటుంబానికి చెందిన 5 తరాలకు సంబంధించిన 350 మంది బుధవారం వడ్లమూరులో ఒకేచోట సమావేశమై బంధుత్వంలోని ఆత్మీయ ఆనందాలను పంచుకున్నారు. ముత్తాతలు, తాతలు, అవ్వలు, అమ్మమ్మలు, మనుమలు, మునిమనుమలు, కుటుంబ వ్యవస్థలో పిలుచుకునే అన్ని వరుసల వారితో ఆ సమావేశం ఆనందంతో డోల లాడింది. ఈ కార్యక్రమంలో కంటే నారాయణ, సుబ్బరాజు, పెద్ద రాఘవ, నాగేశ్వరరావు, అన్నవరం, రామకృష్ణ, వీర రాఘవరావు, కృష్ణార్జునరావు, ధనం, సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఎపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రతిపాడు కోర్టుకు చెందిన న్యాయవాదులు ర్యాలీ నిర్వహించి అల్లూరి సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య మాట్లాడుతూ పేద, చిన్నా, సన్నకారు రైతులకు, ప్రజలకు ఇబ్బందికరంగా పరిణమించే ఈ చట్టాన్ని వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ కార్యదర్శి బొంగుళూరి మధుబాబు, న్యాయవాదులు సిహెచ్.రామకృష్ణ, రాజాల చిట్టిబాబు, పిల్లి బలరాముడు ఆకుల హరిబాబు, ఆర్ వెంకటరావు, ఆడారి సుగుణ, పలివెల నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

ప్రజాశక్తి - కరప

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యాలయ సూపరింటెండెంట్ భీమశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, ఫ్రంట్ లైన్ వర్కర్స్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భ:గా ఇఒపిఆర్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ15వ ఆర్థిక సంఘ నిధులను శానిటేషన్, సురక్షిత మంచినీరు కొరకు సాధారణ నిధులు కలుకుని 25 శాతం ఖర్చు చేయాలని తెలిపారు. మిగిలిన నిధులను ఇతర అంశాలకు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.అప్పారావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు సాయం అందించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

సాయం అందిస్తున్న కృష్ణ, కుటుంబ సభ్యులు

అనాథలకు, అభాగ్యుల పట్ల మానవత దృక్పథంతో తగిన సాయం అందించాలని మెహర్ శ్రీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుగ్గనబోయిన కృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని గుడ్డిగూడెంలో వృద్ధాశ్రమానికి సుగ్గనపోయిన కృష్ణ, మెహర్ జ్యోతి దంపతులు వారి కుమార్తె లిఖిత సాయి రూ.5వేల విరాళం అందించారు. ఇళ్ల లక్ష్మన్న, వీరాయమ్మ దంపతుల జ్ఞాపకార్థం అందించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథలు, కుటుంబ సభ్యుల ఆసరాను కోల్పోయిన వృద్ధులకు అనాథ శరణాలయాలు ఎంతో అండగా ఉంటున్నాయన్నారు. వాటి నిర్వహణకు దాతలు సాయం అందించాలన్నారు.

నేడు మండల పరిషత్ బడ్జెట్ సమావేశం

రామచంద్రపురం : రామచంద్రపురం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మండల కార్యాలయంలో ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన గురువారం నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ కీర్తి స్పందన ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ బడ్జెట్ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - యంత్రాంగం

పలుచోట్ల పూర్వవిద్యార్థుల సమ్మేళనాలు బుధవారం ఉత్సాహంగా జరిగాయి. వివిధ పాఠశాలలకు చెందిన పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనాలను నిర్వహించుకున్నారు. **గోపాలపురం** మండలం వాదాలకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యాసంవత్సరం పదోతరగది విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. చిన్ననాటి జ్ఞాపకాలను తలుచుకుంటూ పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్.భాస్కరరావు, ఎస్ఎస్ఎస్.సత్యనారాయణ, పి.భాస్కర్, ఎం.శ్రీనివాస్, ఆర్.రాంబాబు, పి.నాగరాజు, పి.విజయ్, ఎల్.బుజ్జిబాబు పాల్గొన్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు దివంగత సత్యనారాయణకు నివాళులర్పించారు. **ఉండ్రాజవరం** మండలం సూర్యారావుపాలెంలో బుధవారం 1993-94 ఏడవ తరగతి విద్యార్థుల కలయిక జరిగింది. నాటి విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు సుమారు 120 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అప్పటి ఉపాధ్యాయులు ఎవి.రమణారావు, నిమ్మగడ్డ రాజేంద్రప్రసాద్, అయినపర్తి రాజగోపాల్, రాపాక ఏసుబాబు తదితరులను సన్మానించారు. మాజీ సర్పంచ్ వల్లేపల్లి వెంకట సుబ్బారావు, ప్రస్తుత సర్పంచ్ మెండే లలిత కుమారి, ఉప సర్పంచ్ నందిన శ్రీనివాస్, మెండే శ్రీనివాస్ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. **చాగల్లు** మండలం ఉన్నగట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరం పదోతరగతి విద్యార్థుల సమ్మేళనం అదే స్కూల్లో బుధవారం జరిగింది. నాటి గురువులను ఆచార్య రాజ్యలక్ష్మి గోపాలకష్ణంరాజు తదితరులు సన్మానించారు. ఆత్మీయ సమయం విజయవంతం కావడానికి ఆర్ఎల్ శ్రీనివాసరావు, కె.లక్ష్మీనారాయణ కృషి చేశారు. పాఠశాల అభివద్ధి కమిటీ అధ్యక్షుడు నందిగం శ్రీనివాసురావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

ఇవిఎంలపై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు

ప్రజాశక్తి - కరప

మండలంలో 66 పోలింగ్ బూత్ల పరిధిలో ఇవిఎం మిషన్లపై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తాహశీల్దార్ పి.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం అరట్లకట్ట గ్రామంలో ఈ సందర్భంగా ఇవిఎంలపై ప్రజలకు అవగాహన కల్పించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ యంత్రాల్లో ఓటు వేసేందుకు ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇవిఎం యంత్రాలు ఉపయోగించి ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని. వచ్చే నెల 9వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సదస్సులో ఆర్ఐ మాచరరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

కరాటం భాస్కరరావుకు మాతృవియోగం

అమలాపురం రూరల్: రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కరాటం సూర్య భాస్కరరావు మాతృమూర్తి సత్యవతి కోటమ్మ (80) బుధవారం మరణించారు. ఆమె మృతికి పలువురు సంతాపం తెలిపారు. సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్, సమనస సర్పంచ్ పరమట శ్యాంకుమార్, నిమ్మకాయల రాంబాబు, కరాటం సురేష్, నాని, రాజులపూడి భీముడు, ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.మనోహర్, కరాటం వెంకటేశ్వరరావు, బంధువులు నివాళులు అర్పించారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

మామిడికుదురు : బడుగువారి పేటలో అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన బాధితులకు జనసేన పార్టీ నాయకులు బుధవారం బియ్యం, కాయగూరలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోతు కాశీ, మద్దింశెట్టి బుజ్జి, ఉప సర్పంచ్ గనసాల దీపిక, ఉర్రింక పొట్టయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కండెల వెంకటేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు మామిడి రాజేష్, కుంపట్ల నాని, యాండ శ్రీను, జున్నూరి బ్రదర్స్ పాల్గొన్నారు.

పాస్పోర్టు పోయినది

కొవ్వూరు పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన మాలపాటి నారాయణరెడ్డి గారి కుమారుడు అయిన మాలపాటి రామకృష్ణారెడ్డి అను నాకు భారత ప్రభుత్వ పాస్పోర్టు కార్యాలయం వారు **పి.3412945** నంబర్తో పాస్పోర్టు ఇచ్చినారు. సదరు ఒరిజినల్ పాస్పోర్టు ది. 13-01-2024వ తేదీన నేను నా యింటి వద్ద నుండి కొవ్వూరు బస్ స్టాండ్కు వెళ్లుచుండగా నా ఫ్యాంట్ జేబులో నుండి మార్గ మధ్యలో పడిపోయినది. ఈ పాస్పోర్టు దొరికినవారు క్రింద తెలిపిన అడ్రస్కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాను.

మాలపాటి రామకృష్ణారెడ్డి
S/o. నారాయణరెడ్డి
ఫ్లాట్ నెం. 181, ఇందిరమ్మ కాలనీ
కొవ్వూరు, సెల్: 9391064388

యానాం వార్తలు

వేతన ఒప్పందంపై చర్చలు విఫలం

లేబర్ అధికారితో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి - యానాం

యానాం రైస్ మిల్లు కార్మికులకు సంబంధించి నూతన వేతన ఒప్పందంపై స్థానిక లేబర్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మరోసారి చర్చలు విఫలమయ్యాయి. కార్మికుల తరఫున సిఐటియు జిల్లా కార్యదర్శి గుబే దుర్గాప్రసాద్, రైస్మిల్ యాజమాన్యం తరఫున చిక్కాల రాజు, గాయత్రి రైస్ మిల్ గమనార్ రాంబాబు చర్చల్లో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గుబే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్లపై రైస్ మిల్లు యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. వారం రోజుల్లో నూతన వేతన ఒప్పందంపై ఒక నిర్ణయానికి రాకపోతే సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అసిస్టెంట్ లేబర్ ఇన్స్పెక్టర్ దయానిధి ఇరువురు మరోసారి చర్చలు రావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ కె.సత్యనారాయణ, వి.వెంకటేశ్వరరావు, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సలాది నాగబాబు, దాసరి రాజు, సబ్బతి రాంబాబు, కుప్పిశెట్టి నాగేశ్వరరావు, సూరిబాబు, సత్తిబాబు పాల్గొన్నారు.

15వ రోజుకు అవుట్సోర్సింగ్ సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - యానాం

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని యానాం ప్రభుత్వాసుపత్రి ఎదుట అవుట్ సోర్సింగ్ సిబ్బంది చేపట్టిన నిరసన బుధవారానికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ రోజుల్లో ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో కుటుంబాలతో ఆనందంగా సంతోషంగా గడుపుతున్నారని, కానీ తాము మాత్రం కుటుంబాన్ని కాదని రోడ్లపై బైఠాయించి నిరసనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా సేవలందించామని, కానీ తమ వేతనాలపై ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. సిబ్బందికి పలువురు సంఘీభావం తెలిపారు.

జూదాల నిర్వహణపై పలువురిపై కేసులు

ప్రజాశక్తి - కాకినాడ

సంక్రాంతి సందర్భంగా ఈ నెల 14, 15, 16 తేదీల్లో కోడిపందాలు నిర్వహిస్తున్న ప్రదేశాలపై పోలీసు ప్రత్యేక బృందాలు విస్తృతంగా దాడులు నిర్వహించిన కేసులు నమోదు చేసినట్లు ఎస్పి సతీష్కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ దాడుల్లో 685 మందిని అరెస్టు చేసి వారి నుంచి 345 పందెంకోళ్ళు, 369 కోడి కత్తులు, రూ.3.25 లక్షలు జూదానికి పెట్టిన నగదుతో పాటు గుండాట జూదాలకు వాడిన బోర్డులను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిర్వాహకులపై 289 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు కాపాడి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

19న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కాజులూరు

విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న ఇబ్బందులను సరిచేసేందుకు మరమ్మతులు చేయనున్నామని, ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ఈ నెల 19న విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ జి.ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆర్యవటం సబ్ స్టేషన్లో విలేకరులతో ప్రసాద్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకూ 33/11 కెవి గొల్లపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి ఫీడర్స్కు సంబంధించిన ప్రాంతాలైన ఆర్యవటం, గొల్లపాలెం, బందనపూడి, మొగలిపాలెం, శలపాక, తనుకువాడ, శీల, ఒంటితాడి, మంజేరు, టి.మామిడాడ, గొర్రి పూడి, పెనుమల్ల, అంద్రంగి, తనుమల్ల, పెడపాటి గరువు, పెద్దాపురప్పాడు, యండమూరు, విజయరాయుడుపాలెం, జగన్నాధగిరి గ్రామాల గృహ విద్యుత్ వినియోగదారులకు, ఆక్వా మరియు ఇండస్ట్రియల్ ఏరియాలకు విద్యుత్ సరఫరా ఉండదని, ఈ అసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

పలువురికి జ్యోతుల నవీన్ పరామర్శ

బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న జ్యోతుల నవీన్

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామంలో టిడిపి యువ నాయకుడు సుబ్రహ్మణ్యం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయాలు కావడంతో సుబ్రహ్మణ్యాన్ని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పరామర్శించి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు అదే విధంగా సూరంపాలెం గ్రామానికి చెందిన కుంచె వీరభద్రరావు ఇటీవలే మరణించడంతో బుధవారం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ వీరభద్ర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పర్యటనలో కుంచె నాగబాబు, కుంచే రామకృష్ణ, సూరంపాలెం బాలు, కుంచే గంగాధర్, బేతాళం పాపారావు, పోసిన బాబురావు, అనంత భీమేశ్వరరావు, కుంచే లక్షణాస్వామి, కుంచే విష్ణుమూర్తి, తాటికొండ నాని తదితరులు పాల్గొన్నారు

మహారాజశ్రీ ఫ్యామిలీ కోర్టు మరియు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

A.R.B.E.P. No. 166/2021
in A.R.C. No. 192/2014

Between:
Shriram City Union Finance Ltd., Rajahmundry-II Branch, Rep. by its Regional Manager cum GPA Holder Mr. D.Ram Mohan, S/o. Lakshminarayana, Hindu, aged 51 years, Rajahmundry Zone.
...Claimant/ D.H.R.
AND
Akula Srinu & Others
...Respondents/ JDR's
1. A.Srinu, S/o. A.Venkat Rao, R/o. H.No. 30-1-17, J.P.Road, Rajahmundry, E.G.District - 533101.
2. A.Kavitha, W/o. A.Srinu, R/o. H.No. 30-1-17, J.P.Road, Rajahmundry, E.G.District - 533101.
...1st, 2nd Respondents/ J.D.R's

పై నెంబరు గ్రంథములో మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 25-1-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథములో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు గ్రంథము మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 18-1-2024
ఎం.సూర్యమోహనరావు
అడ్వకేట్, రాజమండ్రి